పెన్ పవర్
ప్రకాశం

# పెన్ పవర్ కథనానికి స్పందన

**పీసీపల్లి పెన్ పవర్ జూన్ 4**

మురుగుమ్మిలో ముమ్మరంగా తెల్లరాయి తరలింపు అనే కథనం "పెన్ పవర్" దిన పత్రికలో బుధవారం వెలువడిన సంగతి పాఠకులకు విధితమే . పెన్ పవర్ కథనంపై బుధవారం మైనింగ్ , రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు స్పందించారు. మురుగుమ్మి గ్రామంలో తెల్లరాయి తవ్వకాలు జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడ అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరుపుతున్న ముగ్గురు వ్యక్తులను, ఒక లారీ ని, ఎక్స్కావేటర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా మట్టి, తెల్ల రాయి ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.




# కందుకూరులో కదం తొక్కిన వైసిపి శ్రేణులు

**ప్రజలకు ద్రోహం చేసిన కూటమి ప్రభుత్వం**
**బుర్రా మధుసూదన్ యాదవ్**
**సూపర్ సిక్స్ హామీలు**
**అమలు ఎక్కడ అని ప్రశ్నించిన బుర్రా**
**సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 4**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశారని మాజీ శాసనసభ్యులు కందుకూరు వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ దుయ్యబట్టారు. ద్రోహం చేసి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా విద్రోహ దినాన్ని జరుపుతూ కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఓవీ రోడ్లపై వైఎస్సార్ సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినదిస్తూ కదం తొక్కారు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని ఈ ద్రోహాన్ని నిరసిస్తూ విద్రోహ దినం జరుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మించి నట్టేట ముంచారని హామీలను అమలు చేయకుండా అబద్దాలతో పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. జగనన్న మహిళలకు సాధికారత కల్పిస్తే కూటం ప్రభుత్వం పెద్దలు మహిళల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. తల్లికి వందనం పేరుతో పంగనామాలు పెట్టారు అని అన్నారు. ఉచిత బస్సు, ప్రతి మహిళకు 1500 ఆర్థిక సహాయం గంగలో కలిపారు అని అన్నారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించలేకపోయారు అని





అన్నారు. అన్నదాత భరోసా లేక అలమటిస్తున్నారని అన్నారు. ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీల సంక్షేమం మరిచారు అని అన్నారు. సంక్షేమాన్ని ప్రజల వద్దకు చేర్చిన జగనన్న పై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. పేదలకు ఇంటింటికి వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంటే చూసి ఓర్చుకోలేని కూటమి ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టాలని ఉద్దేశ్యంతో ఎం.డీ.యు వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. నిరుద్యోగ యువతను మోసం చేస్తూ నిరుద్యోగ భృతి అమలు చేయకుండా వ్యవహరిస్తుందని





కూటమి ప్రభుత్వ పాలన నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైసీపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ముందుగా మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, దళిత రాజకీయ దురంధరులు డాక్టర్ బాబు జగజీవన్ రావ్, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఈదర రమేష్ బాబు, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, అమ్మనబ్రోలు వెంగళరావు, అప్పన బోయిన రాజేష్, బిల్లా రమణయ్య, గంగిరెడ్డి, యడ్ల మాధవరెడ్డి,





తల్లపనేని గోపి, పాటి రమేష్, పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, ఎంపీపీలు పెన్నా కృష్ణయ్య, పులి రమేష్, షేక్ రఫీ,వల్లెపు ఏడుకొండలు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పోతురాజు, బ్రహ్మయ్య,సాదు మాధవరావు, అనుమోలు లక్ష్మీనరసింహం, మద్దసాని నవీన్ కుమార్, ముప్పవరపు కిషోర్, రేణమాల అయ్యన్న, చనమాల కోటేశ్వరరావు, షేక్ రహీం, జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, ఇరపని అంజయ్య, ప్రసన్న కుమార్, విజయకుమార్, మహిళలు వైకాపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**కొమరోలులో 95 లక్షల వ్యయంతో నిర్మించనున్న తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.**

**కూటమి ఏడాది పాలనలో గిద్దలూరు నియోజకవర్గంలో 45 కోట్లతో అభివృద్ధి పనులు.**

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వెల్లడి.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 4.**

రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి ఎన్డీఏ కూడా ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు పట్టణంలోని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు నరసింహస్వామి ఆలయం పక్కన 95 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు కు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి పార్టీల నేతలు కార్యకర్తలతో కలిసి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు . భూమి పూజ అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళు గా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిరునామాగా నిలిచిందనే వాస్తవాన్ని వారు చేసి చూపిస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గిద్దలూరు నియోజకవర్గంలో 45 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని ,ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసి ఉన్నదని అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తొలి రోజుల్లోనే కొమరోలు మండలానికి కోటి నలభై లక్షలు మంజూరు చేయించి సిసి రోడ్లు, తారు రోడ్ల అభివృద్ధికి కృషి చేశానన్నారు









.2014 -2019 మధ్యకాలంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో తెలుగుదేశం ప్రభుత్వ సహకారంతో కొమరోలు మండలంలో ఐదు కోట్ల తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ఆయన గుర్తు చేశారు. అప్పటి తన హయాంలోనే కొమరోలులో షాది ఖానా మినీ స్టేడియం, బీసీ భవనం, కాపు భవనం తదితర వాటిని మంజూరు చేయించానని ,అయితే వాటి నిర్మాణాలు దాదాపుగా పూర్తి అయ్యే సమయంలో వైసీపీ ప్రభుత్వం నిధులు నిలిపివేయడంతో సదరు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వ సహాయ సహకారాలతో నిలిచిపోయిన పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు .నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి హామీ సౌకర్యాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ఆశయమని, అందువల్ల ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని ఆయన పేర్కొన్నారు .గతంలో కొమరోలు 60 వేల లీటర్ల సామర్థ్యంతో ఒక ఓవర్ హెడ్ ట్యాంకును ,40 వేల లీటర్లతో మరో ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించామని, ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు లక్ష ఇరవై వేల లీటర్ల సామర్థ్యంతో 95 లక్షల వ్యయంతో నూతనంగా ఇంకొక ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. కొమరోలు మండలం తన సొంత మండలం అని, కొమరోలు గ్రామం తన సొంత గ్రామం అని అందువల్ల కొమరోలు మండలం పై ప్రత్యేక శ్రద్ధ వహించి మండల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఆ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ హసీనా, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మాజీ సహకార సంఘం అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు,మండల పరిషత్ మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ నబి, రాజుపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు గోడి ఓబుల్ రెడ్డి, దద్దవాడ మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రామిరెడ్డి ,ముక్తాపురం సర్పంచ్ వెంకటరమణారెడ్డి, బండి వెంకటసుబ్బయ్య, అంబారపు సుబ్రహ్మణ్యం, చలిచీమల శ్రీనివాస చౌదరి పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు తోపాటు కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి, ప్రభుత్వ వైద్యాధికారి దేవరశెట్టి చంద్రశేఖర్ ,ఆర్డబ్ల్యూఎస్ గిద్దలూరు డి ఈ నవ కిషోర్ ,కొమరోలు ఏ.యి శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ గోరంట్లయ్య , ఆర్ అండ్ బి నారాయణ ,వీఆర్వోలు పాండు, హనీషా ,రమణారావు, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో శాసనసభ్యులు అశోక్ రెడ్డి పర్యటన కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## చందలూరి బాల కాశయ్య పుట్టినరోజు వేడుకలు



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 4**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చందలూరి బాల కాశయ్య పుట్టినరోజు వేడుకలు కోవిలంపాడు బస్టాండు సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, షేక్ ఖలీల్, మిట్టపాలెం పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కాలువ నరసయ్య రాజకీయ ప్రముఖులు, అభిమానులు, కుటుంబ సభ్యులు వేడుకలకు హాజరయ్యారు కాశయ్య పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేసి ఆయనకు తినిపించి అందరికీ పంచి పెట్టారు. అనంతరం కాశయ్య కు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సిఎస్పురంలో బండలాగుడు పోటీలు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

చంద్రశేఖరపురం పట్టణంలోని వి. ఆర్. నగర్ లో వెలిసిన రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాపు నాయుడుల ఆధ్వర్యంలో నేడు రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు పోటీల్లో గెలిచిన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతి రూ.1,00,116/- లు, రెండవ బహుమతి రూ.75,116/- లు, మూడవ బహుమతి రూ.50,116/- లు, నాలుగవ బహుమతి రూ. రూ.30,116/- లు, ఐదవ బహుమతి రూ.20,116/- లు, ఆరవ బహుమతి రూ.15,000/- లు, ఏడవ బహుమతి రూ.10,000/- లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# చమరగీతం పాడేందుకే ఈ నిరసన

# జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక..!











**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 04**

రాష్ట్రవ్యాప్తంగా నిరంకుశ పాలనను సుముఖంగా; చమర గీతం పాడేందుకే వెన్నుపోటు దినముగా నిరసన వ్యక్తం చేస్తున్నామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. బుధవారం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయానికి ఆ పార్టీ పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము (రమేష్) ఆధ్వర్యంలో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాది మందితో ర్యాలీగా తరలి వెళ్లారు. ఇంచార్జ్ తాసిల్దార్ కునపరెడ్డి అనిల్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం బయట హారిక మాట్లాడారు. ఏడాది కాలంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేరలేదని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. ప్రజా సమస్యలు, సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలి కేవలం మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ నాయకులను కక్ష సాధింపు చర్యగా తప్పుడు కేసులు బనాయిస్తూ సునకానందం పొందుతున్నారన్నారు. అనంతరం ఉప్పాల రాము మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడు గత ఏడాదిగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారన్నారు. వైఎస్ఆర్సిపి అభిమానులకు, నాయకులకు పార్టీ ఎప్పుడు అండగానే ఉంటుందంటూ, కూటమి ప్రభుత్వం బనాయించే తప్పుడు కేసులకు భయపడేది లేదన్నారు. అనంతరం తోటమాల సెంటర్లో ఉన్న వైయస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు; ప్రధాన రహదారులు భారీ అభిమానులు, కార్యకర్తల ర్యాలీలతో కిక్కిరిసిపోయాయి. జై జగన్ జై రాము నినాదాలతో పట్టణమంతా హోరెత్తింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గరికపాటి రామానాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, సీనియర్ కౌన్సిలర్లు కటకం ప్రసాద్, పిచ్చుక సతీష్ బాబు లతోపాటు పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు మండలాల పార్టీ అధ్యక్షులు, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యడవల్లిలో ఈ నెల 6 నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 4**

రాచర్ల మండలం యడవల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను జూన్ 6వ తేదీ నుంచి ఘనంగా జరుగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. స్వామివారికి 24 సంవత్సరాల తర్వాత ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా ఆరు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నార. జూన్ 6వ తేదీ నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయకమిటీ తెలిపింది. 6వ తేదీ శుక్రవారం ఉదయం అంకురార్పణ, ధ్వజరోహణ, సాయంత్రం కొణతాలతో స్వామివారి గ్రామోత్సవం 7వ తేదీ శనివారం ఉదయం.స్వామి వారి కళ్యాణం, గ్రామోత్సవం, రాత్రి , హనుమంత వాహన సేవ, రామావతారం అని, 8వ తేదీ ఆదివారం ఉదయం గ్రామోత్సవ.. మోహిని అవతారం, రాత్రికి మహా విష్ణు అలంకారంలో గరుడసేవ, వైభవంగా నిర్వహహిస్తామన్నారు 9వ తేదీ సోమవారం.. ఉదయం గ్రామోత్సవం.. మధ్యాహ్నం అలరాజు రాయబారం., సాయంత్రం రాచబలి.. రాత్రి స్వామి వారి బ్రహ్మోత్సవంజరుతుందని 10 వతేదీ ఉదయం కంప బండి మహోత్సవం.. స్వామివారి బ్రహ్మోత్సవం.. సాయంత్రం.. కంపకల్లి మహోత్సవం.,11.. బుధవారం ఉదయం అవబృధ స్నానం చక్రతీర్థం.. వసంతోత్సవం.జరుగుతాయని ఆలయకమిటీ తెలిపింది.

## వృద్ధాశ్రమంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు జరిపిన సిఐ రామకోటయ్య



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 4**

గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య గిద్దలూరు లోని సంజీవిని వృద్ధ, అనాధాశ్రమంలో అనాథల మధ్య తన కుమార్తె వర్షిని పుట్టినరోజువేడుకను జరుపించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అనాధాశ్రమాన్ని సందర్శించిన సీఐ రామకోటయ్య కుమార్తె పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధుల మధ్య కుమార్తె వర్షినితో కేక్ కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు కేక్ పంచిపెట్టారు. అంతేకాకుండా వృద్ధుల కొరకు సీఐ రామకోటయ్య బియ్యం నిత్యావసర సరుకులను అందజేశారు. కుమార్తె వర్షిని వృద్ధులు ఆశీర్వదించారు. తర్వాత సీఐ రామకోటయ్య వారి కుటుంబ సభ్యులు వృద్ధుల మధ్య సరదాగా గడిపారు. పుట్టినరోజు సందర్భంగా మనం ఎంతో వృధా ఖర్చు పెడుతుంటామని అందులో కొంత భాగమైన వృద్ధుల కొరకు లేదా అనాధల కొరకు ఖర్చు పెట్టడం వల్ల వారికి మేలు చేకూరుతుందని సిఐ రామకోటయ్య పేర్కొన్నారు.

## అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని పరామర్శించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 4**

రాచర్ల మండలం జెపి చెరువు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ దండు రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి దండు రాజేశ్వరి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాజేశ్వరి భర్త బాబు పిడతల రాంభూపాల్ రెడ్డికి ప్రధాన శిష్యుడు కావడంతో ప్రత్యేకంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడి ధైర్యం చెప్పారు. దండు రాజేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.



## కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డుల పై

# అవగాహన కల్పించాలి

## తాసిల్దార్ జి. శ్రీనివాసరావు



**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 04**

త్రిపురాంతకం మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ గ్రామస్థాయి సిబ్బందులకు " కౌలు రైతు పంట సాగుదారుల హక్కు పత్రం కౌలు రైతులు "గుర్తింపు కార్డుల ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాసిల్దార్ జి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా అందించేందుకు కౌలు రైతులను గుర్తించి వారికి కౌలు రైతులు కార్డులు జారీ చేయడం చాలా ముఖ్యమని, కౌలు రైతుల కోసం ముందుగా గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు ప్రజలకు తెలియపరచాలి అన్నారు. కౌలు చేసే రైతులు యజమాని యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటుగా కౌలు రైతు కూడా తన ఆధార్ కార్డు మరియు పాస్ సైజు ఫోటో ఫారం1 కి జత చేసి దానితో పాటు భూయజమానికి కౌలు రైతుదారునకు మధ్య పది రూపాయల స్టాంప్ మీద పరస్పర ఒప్పందము కుదుర్చుకున్నట్లుగా వ్రాసుకున్న అంగీకార పత్రాన్ని కూడా జతచేసి గ్రామ రెవెన్యూ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. గ్రామ రెవెన్యూ అధికారులు కౌలు రైతు ఇచ్చిన ఫారం వివరాలను పరిశీలించి కార్డు మంజూరు చేయడం జరుగుతుంది అందుచేత ప్రభుత్వం ద్వారా అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు కౌలు రైతులకు కూడా వర్తిస్తుందని వివరించారు. కావున గ్రామ వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది వారి పరిధిలో గల కౌలు రైతులను గుర్తించి అవగాహన కార్యక్రమంలు జరిపించి త్రిపురాంతకం మండలంకు 1508 కౌలు రైతు కార్డులు చేయాలని లక్ష్యం నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల తాసిల్దార్ జి. శ్రీనివాస రావు వ్యవసాయ అధికారి కె.నీరజ గారు, డి.ధనేశ్వర్ నాయక్, గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ వ్యవసాయ,ఉద్యానవన సహాయకులు పాల్గొనడం జరిగినది.

## నూతన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ కు బండలాగుడు పోటీల ఆహ్వాన పత్రిక అందజేసిన పెద్దన్న




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

చంద్రశేఖరపురం పట్టణంలోని వి.ఆర్. నగర్ నందు వెలసిన రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా కాపునాయుడుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను నూతన ఎస్ఐ యం. వెంకటేశ్వరనాయక్ కు చంద్రశేఖరపురం ఎంపీటీసీ మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న అందజేశారు అనంతరం ఎస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ ను శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## కాణిపాకం వినాయక స్వామి సన్నిధిలో షేక్ ఖాదర్ బీ బుజ్జి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం సన్నిధిలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి వినాయక స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# విద్యతోనే విద్యార్థి భవిష్యత్‌కు భరోసా

## ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు తహశీల్దార్ ఆంజనేయరెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్4**

గిద్దలూరు శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతును బుధవారం నాడుగిద్దలూరు తహశిల్దార్ ఎం ఆంజనేయరెడ్డి పరిశీలించారు ఈసందర్బంగా ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి..ఉపాధ్యాయలు బోధించె పాఠాలను శ్రద్ధతో వింటూ చదువును నిర్లక్ష్యం చేయకుండా అంతర్జాలానికి చరవానులకు దూరంగా ఉండి విద్య బుద్దులు నేర్పుతున్న గురవులు చెప్పినా మాటలు వింటూ క్రమ శిక్షణతో మేలుగుతూ జీవితంలోగొప్ప స్థాయికి చేరుకో వాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యం అన్నారు. ప్రతి విద్యార్థికి విద్య తోనే జీవితానికి గొప్ప భరోసా అన్నారు ప్రతి విద్యార్థి సమయం వృధా చేయక కష్టపడి, ఇష్టపడి పట్టుదల ఏకాగ్రత చదివి జన్మ నిచ్చిన తల్లిదండ్రుల కలలను సహకారం చేసే విధంగా అడుగులు వేయాలన్నారు ,గ్రంధాలయం లో వేసవి శిక్షణా తరగతులు భేషుగ్గా జరుగుతున్నాయని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుతం పెద్ద పీట వేస్తోందన్నారు. సద్వినియోగం చేసుకోవటం మనకర్తవ్యం అన్నారు. కృషితో ఏదయినా సాధించ వచ్చున్నారు. తల్లిదండ్రులకు పిల్లలపట్ల తగిన శ్రద్ధ కనబరుస్తూ వారికి చిన్న నాటినుండే విద్యాపట్ల అభిలాష కలిగే విధంగా చూడాలన్నారు. తల్లి పిల్లకు నీతికథలు , దేశనాయకుల జీవితచరిత్రలు .దేశభక్తి గేయాలు ,నేర్పాలన్నారు. కాకుండా మన సంస్కృతి , సాంప్రదాయాలను తెలియచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి రెవెన్యూ అధికారి బి.రాజశేఖర్ రెడ్డి ,యువ ప్రగతి పథం వ్యవస్థాపకులు ఎస్.డి ఫరూఖ్ ఎన్ కార్తికేయ ఏ నిత్య సాయి సాయి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో చేసిన విధ్వంసకర పాలనను ప్రజలకు మళ్లీ గుర్తు చేయటానికా వెన్నుపోటు దినం నిర్వహణ?



**బాబాయిని గొడ్డలితో నరికించి హత్య చేయించినందుకు వెన్నుపోటు దినం నిర్వహణ. తల్లిని,ఇంటి నుంచి గెంటి వేసినందుకా? చెల్లిని బజారుపాలు చేసినందుకా వెన్నుపోటు దిన నిర్వహణ. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 4.**

రాష్ట్రంలో విధ్వంసక పాలన సాగించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వ నాశనం చేసి అప్పుల పాలు చేసిన సంఘటనను ప్రజలకు గుర్తు చేయడానికా వెన్నుపోటు దినం నిర్వహణ అంటూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేశారు. కొమరోలులో 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి తలపెట్టిన తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం అన్ని రంగాలలో కుంటుబడిపోయిందని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాగించిన విధ్వంసకర పాలనలో రాష్ట్రం అప్పులపాలై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర కష్టనష్టాలకు గురి అయ్యారని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులను, అన్ని రంగాలలో సర్వనాశనం అయిపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో పడిపోయింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రజలు హర్షిస్తుండగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ నెల నాలుగో తేదీన నిర్వహించిన వెన్నుపోటు దినం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికించి హత్య చేయించినందుకా, తల్లిని ఇంటి నుంచి గెంటి వేయించినందుకా? లేక ఆస్తిలో వాటా అడిగినందుకు చెల్లెలిని బెదిరించి బజారుపాలు చేసినందుకా ? వెన్నుపోటు దినం నిర్వహణ అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. కష్టాలను ఆపదలో ఉన్న వారిని పరామర్శించడం మంచి సాంప్రదాయమని అయితే గంజాయి బ్యాచ్ పై పోలీసులు కేసు నమోదు చేస్తే అలాంటి గంజాయి బ్యాచ్ ను పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు యాదవ్, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి తో పాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

### గ్రంథపాలకుడు ఆళ్ళ భాస్కర్ రావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

చంద్రశేఖరపురం పట్టణంలో గల పాఠశాల ఆవరణలో గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులను పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకట్రామయ్య, తోట శ్రీను నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్, స్కిప్పింగ్ వ్యాసరచన, కథలు చదివించుట, చెప్పించుట, క్యారం బోర్డు, వివిధ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఆళ్ల భాస్కర్ రావు ఎన్ వెంకట్రామయ్య, తోట శీను లు మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులపట్ల వినయ విధేయతలను అలవర్చుకున్నప్పుడే చదువు పై ఆసక్తి కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణను పాటించాలని కోరారు వివిధ రకాల పోటీల పరీక్షల్లో పాల్గొనడం వల్ల జ్ఞాపక శక్తి పెరగటంతో పాటు విద్యార్థులలో పట్టుదల సాధిస్తారని అన్నారు స్థానిక గ్రంథాలయంనకు ప్రతిరోజు వచ్చి మీకు అవసరమైన అందుబాటులో ఉన్న అన్ని రకాల పుస్తకాలు చదువుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు వేసవి విజ్ఞాన తరగతులకు 16 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథ పాలకుడు ఆళ్ళ భాస్కర్ రావు తెలిపారు.

## కృష్ణారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న విజయలక్ష్మి

**పొదిలి, పెన్ పవర్, జూన్ 4**

మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు జన్మదిన వేడుకల్లో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు బుధవారం నాడు మార్కాపురం పట్టణంలో అట్టహాసంగా జరిగిన కృష్ణారావు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న విజయలక్ష్మి, పుష్పగుచ్ఛం అందజేసి కృష్ణారావు దంపతులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### నోడల్ అధికారి సంధ్యారాణి

**పొదిలి, పెన్ పవర్, జూన్ 4**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయ నోడల్ అధికారి కే సంధ్యారాణి కోరారు బుధవారం నాడు మండలంలోని మాదాల వారి పాలెం, కొండయ్య పాలెం గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా నోడల్ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి ఆమె రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు బాపట్ల ప్రధాన శాస్త్రవేత్త పి సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ పంటలు వాటిని సంరక్షించే పద్ధతుల గురించి రైతులకు వివరించారు అలాగే మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎటువంటి పంటలు సాగు చేయాలా, వాటి సంరక్షణ కోసం ఎలాంటి పద్ధతులు పాటించాలి అనే విషయాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మరో శాస్త్రవేత్త బి ప్రకాష్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయపరంగా పాటించవలసిన పద్ధతుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పన్నులు చెల్లిం చి మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### పొదిలి కమిషనర్ నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 4**

ప్రజలు పన్నులను సకాలంలో చెల్లించి, పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పడాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి కోరారు బుధవారం నాడు ఆయన పట్టణంలో త్రాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో పర్యటించారు ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు అక్రమ కనెక్షన్లు కలిగి ఉంటే వాటిని రెగ్యులర్ చేయించుకోవాలని సూచించారు తెల్ల రేషన్ కార్డు ఉండి ఇంటి పన్ను 500 రూపాయల కంటే తక్కువగా ఉన్నవారు 200 రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, అలాగే ఇంటి పన్ను 500 రూపాయల కంటే ఎక్కువ ఉండి తెల్ల రేషన్ కార్డు లేని వారు 10,500 రూపాయలు డిపాజిట్ చెల్లించి తమ కొళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరణ చేయించుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి సూచించారు అలాగే ఇప్పటివరకు ఇంటి పన్ను బకాయిలు ఉన్నవారు వెంటనే తమ బకాయిలను చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు ఈనెల 7వ తేదీన జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి కోరారు.



## హనుమంతురాయుని పల్లెలో సొంత నిధులతో వీధిలైట్లు వేయించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హసీనా



**కొమరోలు పెన్ పవర్ జూన్ 4**

కొమరోలు మండలం హనుమంత రాయిని పల్లెలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీనా తన సొంత నిధులతో వీధిలైట్లను ఏర్పాటు చేయించారు .తన స్వగ్రామమైన హనుమంతురాయుని పల్లెలోని వీధులు వీధిలైట్లకు నోచుకోక అంధకారంలో ఉంటున్నాయని తెలుసుకున్న హసీనా ప్రజలకు చీకటి నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో తన సొంత నిధులతో 14 వీధిలైట్లను కొనుగోలు చేసి, ఎలక్ట్రిషన్ల సహకారంతో వాటిని వీధులలో ఏర్పాటు చేయించారు. దీనితో ఆ గ్రామ ప్రజలు షేక్ హసీనాను అభినందిస్తున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి సహకారంతో హనుమంతరాయుని పల్లె అభివృద్ధికి తాను కృషి చేస్తానని హసీనా తెలిపారు.

## మాజీ సైనికుడైన హనర్ కెప్టెన్ మన్నెం చెన్నయ్య భౌతిక కాయానికి నివాళు లర్పించిన మాజీ సైనిక అధికారులు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 4**

రాచర్ల మండలం యడవల్లి నివాసి ఆర్మీ సిగ్నల్ రికార్డ్స్ లో,సేవ లందిచి పదవి విరమణ అనంతరం గిద్దలూరు ఆర్మీ క్యాంటీన్ నందు మేనేజర్ గా సేవలు అందించిన మన్నే .చెన్నయ్య అనారోగ్య తో హైదరాబాద్ వైద్యశాలలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, 03 న అనారోగ్యం తో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. చెన్నయ్య మృతిపట్ల గిద్దలూరు మాజీ సైనికుల సంఘం పుష్పముల రీత్ ల తో ఘన నివాళులర్పించారు. భర్త చెన్నయ్య మృతి పట్ల భార్య శోక సముద్రం లో మునిగిపోయారు. దేశానికి అందించిన సేవలను కొనియాడారు. గిద్దలూరు మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు సటి ఓబులేసు అయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. దేశ సేవలో , సమాజ సేవలో సైనికులే నిజమైన హీరోలని జోహార్ లతో నివాళులర్పించారు. గిద్దలూరు మాజీ సైనికుల అధ్యక్షులు సటి ఓబ్లేస్, సెక్రటరీ యం సంగీతరావు, కమిటీ సభ్యులు ఆంధ్రుల బుచ్చయ్య, నరసింహులు, రంగయ్య, మృతుని బంధువులు, పరిసర ప్రాంతాల మాజీసైనికులు ,గ్రామ ప్రజలు ఘన నివాళులర్పించారు.

# మండవ ఇంట మాగుంటకు తేనేటి విందు







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్‌పవర్ జూన్ 04**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు గా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఘన విజయం సాధించి తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఒంగోలు లోని శివాజీ నగర్ లో ప్రముఖ వ్యాపార వేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ మురళీకృష్ణ నివాసంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మురళీకృష్ణ ఏర్పాటుచేసిన తేనేటి విందును టిడిపి నాయకులతో కలిసి మాగుంట స్వీకరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి,బిజెపి, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి అఖండమైన మెజార్టీని సాధించి ఫలితాలు వెలువడి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా నా ఆహ్వానాన్ని మన్నించి మా ఇంటికి సాదరంగా విచ్చేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాత ప్రసాద్, కుప్పా రంగనాయకులు, బెల్లం సత్యం, కందే శ్రీను,కాశి రెడ్డి, మండవ సుబ్బారావు పాల్గొన్నారు.

## మాలకొండ దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలన



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 4**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. భవిష్యత్తులో మాలకొండ లో భక్తుల సౌకర్యార్థం కావలసిన అభివృద్ధి పనులకు సంబంధించి చీఫ్ ఇంజనీర్ శేఖర్ తో కలిసి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఆలయ సిబ్బంది పలువురు తేదేపా నాయకులు పాల్గొన్నారు.

## మన్నేపల్లి చిన్ని అకాలమరణం బాధాకరం..

### మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

సిఎస్ పురం గ్రామానికి చెందిన మన్నేపల్లి చిన్ని అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు.మన్నేపల్లి చిన్ని అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు .విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.చిన్ని కుటుంబంతో తమకు చాలాకాలం నుండి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు.చిన్ని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి దేవస్థానంలో కదిరి బ్రదర్స్ ప్రత్యేక పూజలు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

సిఎస్ పురం గ్రామంలో వడియరాజుల నగర్ నందు వెలసిన శ్రీ రాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ళ మహోత్సవము వైభవంగా జరుగుతుంది. బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరులు కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్థసారథి పెద్దమ్మ తల్లిని దర్శించుకొని వస్త్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఇర్ల వీరాంజనేయులు, ఇరగని చలపతి రావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,పట్నం తిరుపతయ్య, టి బాబురావు,నిమ్మల శ్రీనివాసులు,సంగిశెట్టి పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హరిత గ్రామంగా కోవిలంపాడు పంచాయతి

### బెస్ట్ గ్రీన్ అవార్డుకు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి ఎంపిక

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 4**

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోవిలంపాడు పంచాయితీని ఉత్తమ హరిత గ్రామముగా ఎంపిక చేసి బెస్ట్ గ్రీన్ సర్పంచ్ గా అవార్డుకు ఎంపిక చేసినట్లు పర్యావరణ పరిరక్షణ సంస్థ ఆహ్వానించినట్లు కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమము ఉదయం 10 గంటలకు ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఆర్డిఓ ఆఫీసు వద్ద నిర్వహించే సదస్సులో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిపిఓ జివి నాయుడు తదితర ప్రముఖుల చేతుల మీదుగా సన్మాన పురస్కారమునకు తప్పకుండా హాజరు కావాలని తెలిపినట్లు తెలియజేశారు.

## మామ రామరావు తోనే చంద్రబాబు

# వెన్నుపోటు రాజకీయాలు

### ఓట్లు వేసిన ప్రజలకు అబద్దాల హామీలతో ఏడాదంతా మోసం

### ఎర్రబుక్కుతో వెర్రి వేషాలు వేస్తూ బయపిస్తే వైసార్సీపీ భయపడదు

### పదవతరగతి పరీక్ష పేపర్లు దిద్దలేని అసమర్దులు ప్రభుత్వాన్ని పరిపాలిస్తారా

### రాష్ట్ర వైసి పి అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 4**

ఎన్నికల్లో అమలుకాని హామీలిచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు వెన్నుపోటు కొత్త కాదని, తన స్వంత మామ ఎన్టీరామారావుతోనే చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు మొదలు పెట్టాడనిరాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి యమ్ యల్ ఏ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ప్రజలకు మాయ మాటలతో మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ ఏడాది గడిచిందని జూన్ 4ను వై



వైయస్సార్సీపీ వెన్నుపోటు దినంగా నిర్వహిస్తుందని అన్నారు. పార్టీ కార్యలయం నుండి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతు వెన్నుపోటు పేరు చెబితేనే దేశంలో గుర్తుకు వచ్చే పేరు చంద్రబాబు అని,అయన నారా చంద్రబాబు కాదని వెన్నుపోటు చంద్రబాబాని అన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు ఆయన ఆపార్టీలోలేడని ఎన్టీఆర్ మీదనే కాంగ్రెస్ తరుపున పోటీకి సిద్ధపడ్డాడని, ఎన్టీఆర్ పక్కన చేరి టీడీపీని లాక్కొని ఆ కుటుంబానికి వెన్నుపోటు పొడిచాడని, నేడు నారా కుటుంబం రాజ్యం ఏలుతుందని అన్నారు. 40సంవత్సరాలనుండి ప్రజలను మోసం చేస్తూ కూటమి కుత్రలతో హామీలతో రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలోఇచ్చిన హామీలను అమలు చేసి అంతకు మించి పథకాలను జగనన్న ప్రవేశ పెట్టాడని అన్నారు. రెండు లక్షలడెబ్బై వేల కోట్ల రూపాయలు డబ్బులుఏమయ్యాయని ఎవరి జేబులలోకి పోయాయాని విమర్శించారు.ప్రజా సంక్షేమ పథకాలను స్వస్తి పలికి ప్రజా ధనాన్ని చంద్రబాబు బినామీ బి గ్యాంగ్ దోచుకొని దాచు కోవడానికి పథక రచన చేసాడని అన్నారు. నేడు రాష్టంలోపరిస్థితి గోరంగా ఉందని, వ్యవసాయారంగం దెబ్బ తిందని, ఆక్వా రంగం క్రాప్ హాలిడే ప్రకటించిందని మిర్చి రైతులు దగా చేయపడ్డారని, పోగాకు సగం ధరకు కొనే పరిస్థితి లేదని అన్నారు, రైతు లు పండించిన పంటలు దళారులచేతులలో పెట్టి మోసం చేసారని అన్నారు. మహానాడులో శాసనాలు ప్రవేశ పెట్టారని, ఆరు హామీలకే దిక్కు లేదని, అబ్బ నుంచి కొడుకు వెన్నుపోటు పాఠాలు నేర్చుకున్నాడని అన్నారు. పదవతరగతి పరీక్షపత్రాలు దిద్దలేని అసమర్థ ప్రభుత్వం పరిపాలిస్తారా, ఈ అసమర్ధులు ప్రజలకు మంచి చేస్తారా ఎర్రబుక్కుతో వెర్రివేశాలు వేస్తూ బయపిస్తే బయపడతమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి నాయకులు. కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## కొనకనమిట్ల నూతన ఎస్ఐగా జి.ప్రభాకర్ రెడ్డి




**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 4**

కొనకనమిట్ల ఎస్.ఐ గా జి.ప్రభాకర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ..అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండలంలోని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు.ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపడతామన్నారు.చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించే వారి సమాచారం తనకు అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.ఒంగోల్ కంట్రోల్ ఆఫీసులో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

## ఓబులాపురంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై నాగరాజు

**కొమరోలు పెన్ పవర్ జూన్ 4**

కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని ఓబులాపురం గ్రామంలో ఒక శుభకార్యానికి విద్యుత్ లైట్లతో డెకరేషన్ చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్కు గురై పిట్టల నాగేశ్వరరావు (40 )అనే వ్యక్తి మృతి చెందాడని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. చింతలపల్లి గ్రామానికి చెందిన పిట్టల నాగేశ్వరరావు వివాహాది శుభకార్యాలకు విద్యుత్ లైట్లతో డెకరేషన్ చేసేవాడు. అందులో భాగంగా బుధవారం ఓబులాపురం గ్రామంలో జరుగుతున్న ఒక శుభకార్యానికి విద్యుత్తు లైట్ల డెకరేషన్ చేస్తుండగా నాగేశ్వరరావు విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. సమాచారం అందుకున్న కొమరోలు ఎస్సై నాగేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు .విద్యుత్ షాకుకు గురై నాగేశ్వరరావు మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు.



## వెన్నుపోటు ఉదాహరణ సైబరాబాద్ మొక్క : టీడీపీ మైనార్టీ సెల్ నేత బేరింగ్ మౌలాలి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 04:**

చిలకలూరిపేట: పేటలో జరిగిన "వెన్నుపోటు దినం" సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వెన్నుపోటు రాజకీయాల పితామహురాలు విడదల రజినీయేనని ఆయన ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, రజినీ గతంలో చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడవలేదా, పత్తిపాటి పుల్లారావుకు వెన్నుపోటు పొడవలేదా, చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు వెన్నుపోటు పొడవలేదా, గుంటూరు ప్రజలకు వెన్నుపోటు పొడవలేదా, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు వెన్నుపోటు పొడవలేదా అని ప్రశ్నించారు. ఆమె స్థాపించిన మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని గంగాభవాని మొక్కు లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని, దీనివల్ల 15 ఉద్యోగస్తుల కుటుంబాలు బలైపోయాయని మౌలాలి గుర్తుచేశారు. ఈ 15 కుటుంబాలకు వెన్నుపోటు పొడిచింది రజినీ కాదా అని ఆయన నిలదీశారు. ఈ ప్రశ్నలకు మాజీ మంత్రి విడదల రజినీ సమాధానం చెప్పాలని బేరింగ్ మౌలాలి డిమాండ్ చేశారు.

# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పాలన చేతకాకపోతే ప్రజాప్రతినిధులుగా రాజీనామా చేయండి- టిడిపి శ్రేణులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 04**

పాలన చేతకాని వైసిపి నాయకులు తమ పదవులకు రాజీనామా చేయాలని టిడిపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని తోట మూలలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ఆధీనంలో ఉన్న పెడన మున్సిపాలిటీలో నాలుగున్నర ఏళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వారు ఆరోపించారు. వారు చేసిన అవినీతిపై నివేదికలు రూపొందించి ఆ నివేదికలు ప్రభుత్వానికి పంపి వారికి శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. ఆడ లేక మద్దెలఓడు అన్న చందాన వైసీపీ పాలకులు తమ అసమర్థతను చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి కమిషనర్ అధికారులపై నిందలు వేస్తున్నారని అన్నారు. నిన్న మొన్నటి వరకు అధికారులతో అంట కాగి తమ అవినీతి పనులు చక్కపరచుకున్న వైసిపి నాయకులు అవినీతిపరులకు సహకరించటం లేదన్న కారణంగా అధికారులను తప్పు పట్టడం భావ్యం కాదన్నారు. పరిపాలన చేతకాకపోతే రాజీనామా చేస్తే మున్సిపాలిటీని ఎలా అభివృద్ధి చేయాలో తాము చేసి చూపిస్తామని అన్నారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల గురించి తమకు సమాచారం లేదని వైసిపి పాలకులు పట్టణ అభివృద్ధి గురించి ఏనాడు ఎమ్మెల్యేని సంప్రదించలేదని మున్సిపాలిటీ కార్యకలాపాలపై కనీస సమాచారం ఇవ్వటం లేదని వారు ఆరోపించారు. టిడిపికి చెందినవారు ఫంక్షన్లకు మంచినీరు ట్యాంక్ ను పంపమంటే వైసిపి కౌన్సిలర్లను సంప్రదించాలంటూ ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ హన్ను, యర్రా. నాగరాజు ( రాజా), అనుమల. పూర్ణచంద్రరావు, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరసా జితేంద్ర,తమ్మా. భీమయ్య, అబ్దుల్ ఖదీర్ సేనాపతి అజయ్ కుమార్, బూసం. ఆనందరావు, పరసా. సూర్యనారాయణ, కుర్షిద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి



**బెల్లంకొండ జూన్ 4 పెన్ పవర్**

మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలందరూ తమ ఇంటి మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న వస్తువులు, ఇంట్లో ఉన్న నగదు ఆభరణాలు పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో ఎర్రబద్దూరి చిన్న రమణ రెడ్డి ఇంట్లో జరిగిన బం గార ఆభరణాలు అపహరణ విషయంపై కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని ప్రజలందరూ దొంగల బారిన పడకుండా రాత్రి సమయాల్లో గృహములకు తాళాలు వేసి జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అదేవిధంగా నాగిరెడ్డి పాలెం గ్రామంలో జరిగిన దొంగతనం సంఘటన గురించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సత్తనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు చరవాణి ద్వారా జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకుని, త్వరగా ఈ దోపిడీకి సంబంధించిన నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. అదేవిధంగా ఇంట్లో ఉన్న ఆభరణాలు, నగదును, బ్యాంకులో భద్రపరచుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి , ఎర్రబద్దూరి వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, ఎరుకలయ్య, పుల్లారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ గుంటూరు సాధనే ధ్యేయంగా నగర పాలక సంస్థ అధికారులు





**పెన్ పవర్ గుంటూరు. జూన్ 4**

ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో కృషి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరం లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాల పై నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్, కార్పొరేటర్లు, నోడల్ అధికారులతో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా గుంటూరు నగరంలో వార్డుల వారీగా కార్పోరేటర్లకు మొక్కలు, గుడ్డ సంచులను జియంసి నుండి అందించుట జరుగుతుందన్నారు. ఆయా వార్డులలో కార్పోరేటర్ల ఆద్వర్యంలో స్థానిక ప్రజలు మరియు విద్యార్ధులను భాగస్వాములను చేసుకుంటూ మొక్కలు నాటటం, గుడ్డ సంచులు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పోరేటర్ల భాగస్వామ్యం పెరగాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ఈ సీజన్ కి 5 లక్షల మొక్కలు నాటేలా వార్డు సచివాలయాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్దం చేశామన్నారు. అలాగే ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నా యంగా తక్కువ ధరకు గుడ్డ సంచులను అందించేలా గాంధీ పార్కు మరియు యన్.టి.ఆర్ స్టేడియం దగ్గర వెండింగ్ మెషిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే 1 కేజీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇస్తే గాంధీ పార్కు ఎంట్రీ టికెట్ అందించుట జరుగుతున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా గురువారం ఉదయం స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి దగ్గర నుండి హిమని సెంటర్ వరకు మాస్ క్లీనింగ్ చేస్తూ, పర్యావరణ పరిరక్షణ పై అవగాహనా ర్యాలీ జరుగుతుందన్నారు. యం.యల్.ఏ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాదాన్యతనిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వం మరియు అధికారులదే కాదని, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే విజయవంతం అవుతుందన్నారు. నిత్య జీవితంలో మమేకమౌతున్న నిషేదిత ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి డివిజన్ కు అందించే మొక్కలను సక్రమంగా ప్రజలు సంరక్షించేలా అవగాహన కలిగించాలన్నారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఎస్.ఈ నాగామల్లెస్వర రావు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, సి.హెచ్ శ్రీనివాస్, యం.హెచ్.ఓ డాక్టర్ రవిబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## యోగ సాధనం చేయటం

# అవసరం అందరికీ ఉంది

**మాచర్ల జూన్ 04 ( పెన్ పవర్ న్యూస్)**





పల్నాడు జిల్లాలో మాచర్లలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన అనుపు వద్ద ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చాలా సంవత్సరాల తర్వాత ప్రకృతి సిద్ధమైన సహజ గాలి మరియు ప్రశాంత వాతావరణం లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారన్నారు. యోగ అంటే మనతో మనం గడపడం అని ఆయన అన్నారు. రోజు యోగ చేయడం వల్ల క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. ప్రతిరోజు ఒక గంట పాటు ఉదయం పూట యోగ సాధన చేయవలసిన అవసరం ఉందన్నారు. ఉద్యోగస్తులకు ఒత్తిడికి దూరమై మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. అడిగిన వెంటనే స్థలాన్ని కేటాయించినందుకు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మురళి మాట్లాడుతూ ఈనెల 21వ తారీఖున నిర్వహించనున్న ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగా కార్యక్రమాలు జిల్లాలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు భారీ ఎత్తున విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉద్యోగస్తులు ఎంత పని ఉన్నప్పటికీ అందరినీ ప్రేరేపితం చేయాలన్నారు. డాక్టర్లు సైతం యోగ సాధన చేస్తూ రుగ్మతలు దూరంగా ఉన్నారని మందులు వాడటం లేదని అన్నారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ క్యూరేటర్ శ్రీ కమల్ హాసన్ మాట్లాడుతూ క్రీస్తు శకం మూడో శతాబ్దంలో ఇక్ష్వాకులు ఈ ప్రాంతంలో రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించారన్నారు. పురావస్తు శాఖ 2000 సంవత్సరం నాటి ప్రాచీన సంపదలను భద్రపరిచి భవిష్యత్తు తరాలవారికి తెలిపేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ కట్టడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు ముంపుకు గురికాకుండా నిలువరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మీ , పర్యాటకశాఖ డివిజనల్ మేనేజర్ చైతన్య , ఆర్డీవో మురళీకృష్ణ గారు, డిస్టిక్ మెడికల్ ఆఫీసర్ డా.రవి, ఇరిగేషన్ ఎస్ ఇ కృష్ణ మోహన్ , ఈ ఈ రమేష్ ,ఆర్ %ఇ%బి ఎస్ ఈ రాజా నాయక్ ,పిడి డ్వామా సిద్ధ లింగమూర్తి, ఐసిడిఎస్ పిడి ఉమాదేవి, పిడి డిఆర్ డిఎ ఝాన్సీ రాణి, ట్రాన్స్పోర్ట్ అధికారి సంజీవ్ కుమార్ , డీఎఫ్ఓ ఫైర్ శ్రీధర్ రావు, డి ఎల్ డి వో గబ్రు నాయక్, హౌసింగ్ ఈ ఈ రవీంద్ర , డిపిఓ నాగేశ్వర నాయక్ , జిల్లా పర్యాటక అధికారి నాయుడమ్మ , జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు , డిసిఓ వెంకటరమణ, ఏపీఎంఐపీ ఆంజనేయులు, ఏ పి టి డి సి డిప్యూటీ మేనేజర్ శివారెడ్డి , గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాస రావు, మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, మాచర్ల తహసీల్దార్ కిరణ్ బాబు , మాచర్ల యంపిడిఓ...సోషల్ వెల్ఫేర్ అధికారి,ఇతర శాఖల అధికారులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణానికి సంబంధించిన గురువు మెట్టు గోవిందరెడ్డి గారు దాదాపు 200 యోగ మ్యాట్స్ కలెక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా యోగా దేని పురస్కరించుకొని బెలూన్లను గాలిలోకి వదిలారు.

# ప్రజా తీర్పు దినోత్సవంలో పాల్గొన్న మాచర్ల కూటమి నాయకులు

### స్వర్ణయుగానికి ఏడాది ఆంధ్రప్రదేశ్ లో కూటమి పాలన మొదలై నేటికీ ఏడాది



**మాచర్ల, పెన్ పవర్, జూన్ 04**

కూటమి పాలన ఏర్పటై సంవత్సరం అవుతున్న సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జోల కంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల బస్టాండ్ సెంటర్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమర దుర్గారావు టీడీపీ పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసారు ఏడాది క్రితం ఇదే రోజున విధ్వంస పాలనపై ప్రజలు గెలిచారాని అరాచక కక్షపూరిత పాలన పై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపని ప్రజా తీర్పు కూటమి ప్రభుత్వంపై మరింత బాధ్యతను పెంచిందని నారా చంద్రబాబు నాయుడు పాలన అనుభవం పవన్ కళ్యాణ్ ఆశయానికి నరేంద్ర మోదీ పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైందని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో పనిచేస్తామని అండగా నిలుస్తారని కోరుతున్నామని అన్నారు ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద భవనానికి గ్రానైట్ ను అందజేసిన మాజీ మంత్రి శిద్దా



**కందుకూరు పెన్ పవర్,జూన్ 4**

కందుకూరు పట్టణంలో కనిగిరి రోడ్డు నందు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుక నూతనంగా నిర్మించే అన్నప్రసాద భవనానికి మాజీమంత్రి శిద్దా రాఘవరావు 2500 చదరపు అడుగుల, సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసి గ్రానైట్ ను అందజెస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి సేవాసం సమితి సభ్యులు రాఘవరావుకు ధన్యవాదాలు తెలిపారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పథకాల సాధించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు పెన్ పవర్, జూన్ 4:**

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం గత నెల 28 నుండి ఈనెల 1 వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జరిగిన 8 వ ఓపెన్ తైక్వాండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో కందుకూరు నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు లో బాలికల విభాగంలో బి. లక్ష్మీ అక్షర శ్రీ (బంగారు పతకం) సి. లక్ష్మీ ప్రియ (బంగారు పతకం) బాలుర విభాగంలో ఏ.మన్విత్ రాజ్ (బంగారు పతకం) జి. త్రినాథ్ (బంగారు పతకం) టి. ఉత్తం ప్రేమ్ సాత్విక్ (రజత పథకం) పి. సాయి శ్రీ వాత్సవ్ (రజత పథకం) సి. మోహిత్ కేసరి నందన్ (కాంస్య పథకం) లు సాధించిన క్రీడాకారులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ తైక్వాండో అనే క్రీడా స్పోర్ట్స్ కోటాలో గుర్తింపు ఉన్నదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల టీం కోచ్ గా వ్యవహరించిన పి. అఖిల్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఉన్నం వీరస్వామి, జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్కే అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్యులు

**కందుకూరు పెన్ పవర్,జూన్ 4**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నేటికీ ఏడాది కాలమైన సందర్భంగా కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఈరోజు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు, కందుకూరు నియోజకవర్గంలో సైతం 90 శాతం పైగానే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అందువలన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 విగ్రహం, అమరజీవి జయంతి వర్ధంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం, శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆర్యవైశ్యజాతి మొత్తానికి గౌరవం అని అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో ఆర్యవైశ్యులకు ఎల్లపుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో నగర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో జగన్ కు 11 సీట్లు కూడా రావు

:వెన్నుపోటు గొడ్డలిపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగనే

:అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

: 190 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నాం

: 40 కోట్లతో త్రాగు నీటి సరఫరా కు ప్రణాళికలు

:20 కోట్ల రూపాయలతో మురుగు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం

: 250 మంది లబ్ధిదారులకు 3కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశాం









**కందుకూరు పెన్ పవర్, జూన్ 4**

గత ఎన్నికల్లో వైసిపి కి 11 సీట్లకు ప్రజలు పరిమితం చేసిన జగన్మోహన్ రెడ్డికి సిగ్గు రాలేదని ఇలాగే ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా సంపూర్ణ మద్దతు తెలియజేసి సంవత్సరం రోజులైన సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ని తెదేపా అభిమానులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేకును కట్ చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం పరిపాలనకు రాష్ట్ర ప్రజలు తమ ఓటు హక్కుతో సంపూర్ణ మద్దతు తెలియజేసినా సంవత్సరకాలంలోనే నియోజకవర్గంలో 190.00 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను జరుగుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చి ఆశీర్వదించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో గ్రామాల్లో అనుసంధానం లేని రోడ్లను సైతం నూతన రోడ్లతో అనుసంధానం చేసి ప్రజలకు సులభతరమైన రవాణా ఏర్పాటు చేశామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గములో మౌలిక సదుపాయాలు కల్పనకు వందలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ , పవన్ కళ్యాణ్ కి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అయితే, వెన్నుపోటుకు జగన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఓటేసిన ప్రజలను, కన్నతల్లిని, చెల్లెళ్లను మోసగించిన జగన్ కంటే ఈ లోకంలో ఇంకెవ్వరూ వెన్నుపోటుదారుడు ఉండరన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే కాకుండా ఇష్టారాజ్యంగా తమ మనుషులకు రాష్ట్ర సంపదను దోచిపెట్టినందుకే జగన్ రెడ్డిని ప్రజలు ఓడించారన్నారు. ఆనాడు అధికారం కోసం ఇష్టారాజ్యంగా హామీలిచ్చి అమలు చేయకుండా చేతులెత్తేసిన అసమర్థుడు జగన్మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు అసెంబ్లీ సాక్షిగా అమరావతే రాజధాని అని చెప్పి గెలిచిన తరవాత మూడు ముక్కలాటకు తెర తీసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని పేర్కొన్నారు. పోలవరం పూర్తి చేస్తానని చెప్పి పట్టించుకోవడం మానేశాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను అన్ని విధాల వెన్నుపోటు పొడిచిన జగన్ సిగ్గుపడాలన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఓడించినందుకు ప్రజలకు వ్యతిరేకంగా జగన్ రెడ్డి వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నారా..? అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నామని, జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను బాగు చేస్తూ రాష్ట్రంలో నూతన రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల పెన్షన్లు పెంచామన్నారు. శాశ్వత వికలాంగులకు 15000 రూపాయల పెన్షన్ అందజేస్తున్నామని, దేశంలో ఆంధ్రప్రదేశ్ లో మినహా మరే రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. దేశంలో తొలిసారిగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కింద అమలు చేస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లక్షల కోట్ల విలువైన పరిశ్రమలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మన యువ నాయకులు మంత్రి లోకేశ్ తీసుకొస్తున్నారన్నారు. జూన్ 12వ తేదీన స్కూలు ప్రారంభమయ్యే రోజున ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు పిడికిడి వెంకటేశ్వర్లు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి,చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, అల్లం వెంకటేశ్వర్లు, యడ్లపల్లి సుబ్బారావు, గోచిపాతల మోషే, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, అబ్బూరి వేణు, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, ముచ్చు వేణు, మేడ మల్లికార్జున, పొడపాటి మహేష్, ముప్పవరపు వేణు, పులి నాగరాజు,పోకూరి రాంబాబు, మురారి శెట్టి సుధీర్, చక్క కేశవ, పట్టణ మహిళలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, అల్లం సుమతి, మన్నం శైలజ, రవణమ్మ, శ్రీలక్ష్మి, కంసాని మయూరి, అన్ని వార్డు అధ్యక్షులు పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గొడ్డలివేటు వెన్నుపోటు జగన్ రెడ్డి రాజకీయం

## టిడిపినియోజక వర్గ ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 4**

గత వైసిపి ప్రభుత్వం లో ఎన్నో అరాచకాలు జరగాయని అటువంటి దుర్మార్గపు పాలనలో జరిగిన కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మల్లించడానికే వైసీపీ ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా తెరలేపిందని అంటూ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మండిపడ్డారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో గత ప్రభుత్వం లో10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం ఇప్పుడు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ తొలి ఏడాదిలోనే 70% హామీలు మా ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేసిందన్నారు. గత ఐదేళ్ల కాలంలో 85 శాతం హామీలను ఇచ్చి అన్నీ నెరవేర్చినామని గొప్పలు చెప్పుకోని జగన్ ప్రజలకు పంగనామాలు పెట్టాడని ఆయన మండిపడ్డారు. అదేవిదంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే ఇంతైనా కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడు అటువంటి దిగజారుడు రాజకీయం మీది అని ఆయన దుయ్యబట్టారు.. కులాలకు అతీతంగా పనిచేశాము అని చెప్పి నమ్మించి నట్టేటా ముంచిన మీరు బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని. అన్యాయంగా అక్రమంగా లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని, శివకుమార్ స్థాపించిన వైకాపాపార్టీని కబ్జా చేసి ఫౌం శివకుమార్ కు వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. చిన్న తనంనుంచి తన చంకన ఎత్తుకొని పెంచిన పెద్దచేసిన బాబాయి ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అన్నారు, ఆస్తి కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచింది మీరుకాదా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినమొదటి నెలలోనే రూ.4వేలు పింఛన్ పెంచి అమలు చేశాం, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం పెట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, దీపం-2 పథకం కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ మాటనెలబెట్టుకుంది మేము కాదా మా ప్రభుత్వం కాదా అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 100 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించామని, భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరోకటి లేదు.. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు.. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని, జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని అమలు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండలనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, జూన్ 4**

గాన గంధర్వుడు, పద్మశ్రీ దివంగత ఎస్పి బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు బుధవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఘంటసాల వెంకటేశ్వరరావు కళావేదిక ప్రాంగణంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహ్వానితులు, ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వరరావు కళావేదిక నాయకులతోపాటు బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట విత్తనాలు ఏఓ .పి చెన్నారెడ్డి

**సీతారాంపురం పెన్ పవర్ -జూన్ 4**

సీతారాంపురం మండలం లో ఉన్న రైతులకు సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాలు మరియు జునుములు అందుబాటులో ఉన్నాయని ఏవో చెన్నారెడ్డి బుధవారం తెలిపారు సీతారాంపురం మండలానికి 36 క్వింటాళ్ల జనుములు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు ఒక కేజీ జున్నుములు 55 రూపాయలకు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావలసిన రైతులు పట్టాదారని పాసుపుస్తకం ఆధార్ కార్డుతో రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# నెల్లూరు నగరంలో సునామీ లా వేలాదిగా తరలి వచ్చిన వైస్సార్సీపీ కార్యకర్తలు...

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం విజయవంతం..





**పెన్ పవర్ నెల్లూరు జూన్ 4**

కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నెల్లూరు వీఆర్సీ సెంటర్ నుంచి వైఎస్ఆర్సిపి సిటీ ఇన్ చార్జ్ – ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతంగా సాగింది ముందుగా విఆర్సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వి ఆర్ సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు 5000 వేల మందికి పైగా తరలివచ్చి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ర్యాలీ నిర్వహించారు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి.. అడుగడుగునా ప్రజలు.. నీరాజనాలు పలికారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను.. అమలు జరపాలంటూ కార్యకర్తల నినాదాలతో.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలు.. కిక్కిరిశాయి.అనంతరం కలెక్టరేట్ వద్దకు చేరుకొని వైసిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకట రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలెక్టరేట్ గారికి.. వినతి పత్రం అందజేసి.. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఈరోజు ప్రజలు పడుతున్న ఇబ్బందులను.. తెలియజేసి.. ఆ హామీలన్నీ నెరవేర్చే విధంగా ప్రభుత్వానికి.. తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు ఏడాది కిందట కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు.. ప్రజలకు అబద్ధపు హామీలు గుప్పించి.. వారందరిని మోసం చేసిందన్నారు.కూటమి ప్రభుత్వ మోసపు హామీలకు సరిగ్గా నేటికీ ఏడాది కాలమయ్యిందన్నారు. రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, వ్యాపారులకు, మహిళలకు, వృద్ధులకు ఇలా అనేక వర్గాల ప్రజలకు హామీలు గుప్పించి.. ఈరోజు వాటిని నెరవేర్చే క్రమంలో.. కూటమి ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి తప్పించుకుంటుందని మండిపడ్డారు.ఈరోజు ఆ హామీలన్నింటినీ అమలు చేయాలని కోరుతూ .. జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమానికి నిన్నటి రోజు నుంచి పోలీసులు ఎన్నో అడ్డంకులు సృష్టించినప్పటికీ వేలాదిగా ప్రజలు తరలివచ్చి.. కూటమి ప్రభుత్వ విధానాలు ఎండగట్టారని తెలిపారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా.. ప్రభుత్వం ఇంటి పన్నులు, కరెంటు చార్జీలు, పెంచుతూ నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజా సమస్యలపై కలెక్టరేట్ వస్తే.. మా దగ్గర నుంచి వినతిపత్రం తీసుకునేందుకు కలెక్టర్ గారు , జాయింట్ కలెక్టర్ గారు, %ఈష్టం% ఎవరు అందుబాటులో లేకుండా చేశారన్నారు. ప్రజా సమస్యలను.. ప్రతిపక్ష పార్టీ నేతలు అధికారులకు తెలియజేయడానికి వస్తే.. వారిపై కేసులు నమోదు చేసే.. దుస్థితికి కూటమి ప్రభుత్వంలో అధికారులు తయారయ్యారంటే.. ఎంత దారుణంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని.. నెల్లూరులో ఎన్నడు ఇలాంటి పరిస్థితులు చూడలేదన్నారు.అధికార పార్టీ అవలంబిస్తున్న విధానాలను.. రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తాము ఇదే విధంగా వ్యవహరిస్తే.. టిడిపి నేతలకు ఇబ్బందులు తప్పవని కూటమి ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు.అధికార పార్టీ ఎన్ని బాధలు పెట్టినా భరిస్తూ.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సూచనలు మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని.. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## "వెన్నుపోటు దినం" కార్యక్రమంలో మనుబోలు వైసిపి నేతలు





**మనుబోలు, (పెన్ పవర్) జూన్ 4**

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, కాకాణి పూజిత అధ్యక్షతన సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం లో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం కు మనుబోలు మండలం జట్లకొండూరు పంచాయతీ నుండి ఆవుల తులసి రామ్ యాదవ్, వైస్ ప్రసిడెంట్, ఆవుల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది, పై కార్యక్రమం కు పచ్చిపాల రామచంద్ర రెడ్డి, ఆవుల రమేష్ యాదవ్, గుంజి రమేష్, ఆవుల బాబురావు యాదవ్, కట్టుమూరి శ్రీనివాసులు, బద్దిపూడి సురేష్,మొగల్ షాహుల్, చిట్టమూరు రవీంద్ర రెడ్డి, నావూరు శంతోస్, మహేష్, రామయ్య, సాయి, ప్రసాద్, తారాకేష్, కోటి,రాజేంద్ర, సినయ్య, వెంకట రమణయ్య, అప్పారావు, ఆవుల మురళి యాదవ్, ఉడుత మధు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

### దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ.



**పెన్ పవర్ నెల్లూరు- ప్రతినిధి జూన్ 4**

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరు రూరల్ లోని దివ్యాంగులకు 100 బ్యాటరీ ట్రై సైకిళ్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ సెంటర్ నందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 లక్షలు విలువ చేసే 100 ట్రై సైకిళ్లు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు జెడ్. శివప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వికలాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఒక్కొక్కరికి రూ. 40వేలు విలువచేసే బ్యాటరీ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దివ్యాంగులు.

## ఎమ్మెల్యే సంవత్సరం పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రక్తదానం

**కావలి పెన్ పవర్- జూన్ 4**

శాసనసభ్యులుగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి రెడ్ క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో బుధవారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ యువనాయకులు కొర్రపాటి రవి, అద్దంకి హరీష్ ల ఆధ్వర్యంలో వట్టిగుంట సుధీర్, బోగిరెడ్డి భానుప్రకాష్, సయ్యద్ ఫిరోజ్ తదితరులు రక్తదానం చేశారు.



## కూటమి ఏడాది పాలనలో చేసిందేమీ లేదు

### వెన్నుపోటు దినం సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టిన వైసిపి నేతలు.






**కావలి పెన్ పవర్ - జూన్ 4**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం నుండి భారీ స్థాయిలో వైసిపి శ్రేణులు ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈరోజు చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్, పథకాలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాడని దానికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. చంద్రబాబు అటు విద్యార్థులను, ఇటు అక్క చెల్లెమ్మలను, రైతన్నలను, మోసం చేశాడని అన్నారు. అదే విధంగా ఇంటి వద్దకు వచ్చి రేషన్ ఇస్తున్న రేషన్ బండ్లను తొలగించడంతో రేషన్ షాపులకు పోయి అవస్థలు పడుతూ ప్రజలు రేషన్ సరుకులు నెత్తి మీద పెట్టుకొని కిలోమీటర్లు నడుచుకుంటూ పోతున్నారని అంతేకాకుండా రేషన్ బండ్ల ఆపరేటర్లును రోడ్డుపాలు చేశారని అన్నారు. తెలుగుదేశం ఏడాది పాలనలో చేసింది ఏమి లేదని సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందయ్య ఆయుర్వేదం మందు కేసు పై కోర్టుకు హాజరైన సోమిరెడ్డి




**పెన్ పవర్ నెల్లూరు- ప్రతినిధి జూన్ 4**

కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేదం మందు విషయంలో బనాయించిన అక్రమ కేసుకు సంబంధించి కోర్టుకు బుధవారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ 2019-24 మధ్య వైసీపీ చేసిన అరాచకాల కారణంగా నాపై బనాయించిన ఓ తప్పుడు కేసుకు సంబంధించి ఈ రోజు హైకోర్టుకు హాజరయ్యాను అని జగన్మోహన్ రెడ్డి పాలనలో నాపై 18 అక్రమ కేసులు బనాయించారు అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సీఎంలుగా ఉన్నప్పుడు నాపై కేసులు పెట్టలేదు. ఆనం కుటుంబం ప్రత్యర్థులుగా ఉన్నప్పుడూ నాపై కేసులు లేవు ఈ రోజు ఒక కేసుకు ముద్దాయిగా చేతులు కట్టుకుని కోర్టులో నిలుచున్నాను అని న్యాయస్థానాలపై నాకు పూర్తి నమ్మకముంది నపైన భగవంతుడున్నాడు అన్నారు. జగన్ రెడ్డి పార్టీ ఈ రోజు వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదం ఉందని వెన్నుపోటు అనే పేరు ఎత్తే అర్హతే జగన్మోహన్ రెడ్డికి గానీ, ఆయన పార్టీకి కాని లేదు అన్నారు. తండ్రి కాంగ్రెస్ పార్టీలో సీఎంగా ఉన్నప్పుడు రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడిన ముద్దాయి జగన్మోహన్ రెడ్డి అని ఒక సీఎం కుమారుడిగా రూ.43 వేల కోట్ల కుంభకోణంతో సీబీఐ చేతిలో బుక్ అయిన వారు మరొకరు లేరు అన్నారు. రూ.43 వేలు కోట్లు దోచుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పెట్టాడు ఒక్క ఛాన్స్- ఒక్క ఛాన్స్ - అని అధికారంలోకి వచ్చి ఏపీ ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు అని అన్నారు. కల్తీ మద్యం పోసి వేలాది మంది ప్రాణాలు బలితీసుకున్నాడు..లక్షల మందిని మంచానికి పరిమితం చేశాడు అని సిట్ విచారణలో ఇప్పటి వరకు లిక్కర్ స్కామ్ రూ.3200 కోట్లు అని తేల్చారు అన్నారు. దేశాన్ని కుదిపేసి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన బోఫోర్స్ స్కామ్ విలువ రూ.60 కోట్లు, 2జీ స్కామ్ విలువ వందల కోట్లు అని జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు, ఇప్పుడు వైసీపీలోనూ వేలాది కోట్లు లిక్కర్ స్కామ్ లో అనధికారికంగా జరిగిన సేల్స్ వివరాలు తీస్తే ఎన్ని వేల కోట్ల కుంభకోణం బయటపడుతుందో అని తెలిపారు. ప్రజలు నమ్మి ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు అని చివరకు గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను పరామర్శించి ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నాడో అన్నారు. కానిస్టేబుల్ ను చంపేందుకు ప్రయత్నించిన రౌడీషీటర్లను పోలీసులు కొడితే తెగ గింజుకుంటున్నాడు సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజును పోలీసులతో 121 దెబ్బలు కొట్టించి వీడియో కాల్ లో చూసి ఆనందించిన సైకో జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అలాంటి వ్యక్తి వెన్నుపోటు దినోత్సవం అనడం చూసి ప్రజలే నవ్వుకుంటున్నారు అన్నారు. వైసీపీ పేరు మార్చేసి దొంగల పార్టీ అని పెట్టుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో గంజాయి బ్యాచ్ కు, రౌడీషీటర్లకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని వైసీపీలో చర్చ జరుగుతుందని కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను కొట్టిచంపిన రోజు ఈ జగన్మోహన్ రెడ్డి ఎక్కడున్నాడు అన్నారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి కారులో డోర్ డెలివరీ చేస్తే జగన్మోహన్ రెడ్డి ఏం చర్యలు తీసుకున్నాడు అని నెల్లూరులో దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేసి 40 మంది పోలీసులు వెళ్లి బలవంతంగా తగలబెట్టించిన రోజు జగన్ రెడ్డి ఏం చేస్తున్నాడు. కావలిలో వైసీపీ నేతల దుర్మార్గాలతో బతకలేక చచ్చిపోతున్నానని దళితుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే బాధిత కుటుంబాన్ని పరామర్శించాడా వైసీపీ అరాచకాలతో ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబసభ్యులను కనీసం పలకరించకుండా ఈ రోజు రౌడీషీటర్లను, గంజాయి బ్యాచ్ ల పరామర్శకు వెళ్లడం జగన్ రెడ్డి ఉద్దేశాన్ని చెబుతోంది అన్నారు. అలాంటి జగన్మోహన్ రెడ్డి ఈ రోజు వెన్నుపోటు దినం చేస్తుండటం విడ్డూరంగా ఉంది అని 2024 జూన్ 4న ఏపీ ప్రజలకు స్వాతంత్ర్యం లభించింది. వైసీపీ దురాగతాల నుంచి విముక్తి లభించిన రోజు ఇది వైసీపీ పాలనలో చచ్చిపోయిన ప్రజాస్వామ్యాన్ని, సర్వనాశమైన రాష్ట్రాన్ని నరేంద్ర మోదీ సహకారంతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గాడిలో పెడుతున్నారు అన్నారు.


## పుస్తక మహోత్సవా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 04:**
చిలకలూరిపేట: పట్టణంలోని గ్రంధాలయం వద్ద జానవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 30వ తారీకు వరకు జరుగుతున్న పుస్తక మహోత్సవాల కార్యక్రమంలోపేట మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని పాల్గొని మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పి, ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులను తీసుకురావచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రా. రామారావు, కన్వీనర్ దార్ల బుచ్చిబాబు, ఇన్నెంట్ పాల్, పి.వి. సుబ్బారావు, లాలు దాదా సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు షేక్. కరీముల్లా, డి. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగా వలన శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వం, ఆలోచనా సామర్థ్యం మెరుగుపడతాయి గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..





**పెన్ పవర్ గుంటూరు జూన్.4**
నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా గుంటూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా అభ్యాస కార్యక్రమంలో పాల్గొని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ యోగా, ధ్యానం అనేవి శారీరకంగా, మానసికంగా మనిషి యొక్క స్థితిగతులను మార్చగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.యోగా మరియు ధ్యానం అభ్యాసం వలన మనిషి యొక్క.... ఆలోచనా విధానం మరియు సామర్థ్యం మెరుగుపడతాయి. మానసిక స్థిరత్వం, ప్రశాంతత అలవడతాయి. ఒత్తిళ్లను అధిగమించే శక్తి, సామర్థ్యాలు పెంపొందుతాయి. క్రమశిక్షణ అలవడి, దురలవాట్లకు లోనవకుండా దోహదపడతాయి. నిత్యం ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లతో మనం పోలీస్ విధులు నిర్వహిస్తూ ఉంటాము.యోగా, ధ్యానం అనేవి వీటిని అధిగమించడానికి ఎంతో ఉపకరిస్తాయి. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు , ఏఆర్ డిఎస్పీ ఏడుకొండలు రెడ్డి శ్రీ హరి రెడ్డి ,ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో వెన్నుపోటు దినం

## కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడుదల రజిని ఫైర్






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 04:**
పేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి విడుదల రజిని ఆధ్వర్యంలో "వెన్నుపోటు దినం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విడుదల రజిని తన నివాసం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి చిలకలూరిపేట తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం మాజీ మంత్రి విడుదల రజిని మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వృద్ధులు, వితంతువులకు గ్రామాల్లో ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందించే రూ.15,000 పథకాన్ని ఇంకా అమలు చేయలేదని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కింది. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో ఉంది అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. దీనిని మేము తీవ్రంగా ప్రతిఘటిస్తాం అని విడుదల రజిని హెచ్చరించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి

# రూ.56 లక్షల జడ్పీ నిధులు

**మానుకొండవారిపాలెంలో ప్రధాన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం..**

**గణపవరంలో తాగునీటి ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు మార్గం సుగమం : ప్రత్తిపాటి.**

**మూడుగ్రామాల ప్రజల పోరాటం.. ప్రత్తిపాటి ప్రత్యేక చొరవ..**

**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాలతో నిధులు మంజూరు : ప్రత్తిపాటి కార్యాలయవర్గాలు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 04**
చిలకలూరిపేట: గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అటు పంచాయతీలుగా మనుగడ సాగించలేక... ఇటు మున్సిపాలిటీపరిధిలో అభివృద్ధికి నోచక ఇబ్బంది పడిన మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్లో పలు అభివృద్ధిపనులకు నిధులు మంజూరయ్యాయి. మానుకొండవారిపాలెంలో 40లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, నాదెండ్ల మండలం గణపవరంలో నూతన ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి జడ్పీ నిధులు కేటాయిస్తున్నట్టు జిల్లా పరిషత్ కార్యాలయవర్గాలు ధృవీకరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. రెండు గ్రామాల్లో మొత్తం రూ.56లక్షలతో ఆయా పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు ఖరారుచేసి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పనులు ప్రారంభించడం జరుగుతుంది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల మానుకొండవారిపాలెం, గణపవరంతో పాటు పసుమర్రు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు. గ్రామసమస్యలను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గతపాలకులు ఆ మూడు గ్రామాలను ఇష్టానుసారం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో అభివృద్ధిలేక.. పంచాయతీలకు ఏ విధమైన నిధులు రాక సమస్యలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడిన విషయాన్ని శాసనసభ్యులు అసెంబ్లీ సాక్షిగా కూడా ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజ్ఞప్తిపై, ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ చిలకలూరిపేట వచ్చి, గణపవరం గ్రామాన్ని సందర్శించి, మూడుగ్రామాల ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో విలీనం వల్ల తమ గ్రామాలకు జరిగిన నష్టాన్ని గ్రామస్తులే స్వయంగా ఆయనకు తెలియచేశారు. వారి బాధలు విని, గ్రామాల్లోని సమస్యలు ప్రత్యక్షంగా చూసిన కృష్ణతేజ ప్రధానమైన తాగునీటి సమస్య పరిష్కారానికి సరిపడా నిధుల్ని జడ్పీ నుంచి కేటాయించాలని జిల్లా పరిషత్ సీ.ఈ.వో జ్యోతిబసును ఆదేశించడం జరిగింది. గ్రామస్తుల సమిష్టిపోరాటం.. కృష్ణతేజ ఆదేశాలతో ఎట్టకేలకు రెండు గ్రామాల్లోని తాగునీటిసమస్య పరిష్కారానికి రూ.56లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా పరిషత్ కార్యాలయ వర్గాలు ధృవీకరించాయి అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కార్యాలయ వర్గాలు బుధవారం ఒకప్రకటనలో తెలియచేశాయి.

## కూటమి పాలనలో... విధ్వంసం నుంచి వికాసం దిశగా ఆంధ్రప్రదేశ్.





**పెన్ పవర్ గుంటూరు. జూన్ 4**
గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ విధ్వంసకర పాలన నుంచి విముక్తి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూటమి ప్రభుత్వ పాలనలో విధ్వంసం నుంచి వికాసం దిశగా పయనిస్తుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేనాని పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు శ్రీనివాసరావుతోటలో విజయాలకు ప్రతీకగా దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాజు గ్లాస్ దిమ్మెను దీపాలతో అలంకరించారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ పురాణాల్లో దేవతలని హింసించిన నరకాసురుడుకి ప్రజా కంఠక పాలనతో రాష్ట్ర ప్రజల్ని పీక్కుతిన్న వైసీపీ అధినేత జగనాసురుడికి తేడా లేదన్నారు. నరకాసురుడిని శ్రీకృష్ణుడు వదిస్తే , జగనాసురుడిని ప్రజలు తమ ఓటుతో రాజకీయ సమాధి చేశారన్నారు. వైసీపీ పాలనలో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపిన ప్రజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఊపిరి పీల్చుకొన్నారన్నారు. కూటమి సుపరిపాలనలో ప్రజలు ప్రశాంతంగా సేద తీరుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల బాధ్యతాయుతమైన పాలనతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిపదంలో ముందుకు సాగుతుందన్నారు. మరోవైపు దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను సైతం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కూటమి నేతలు మెహబుబ్ బాషా , సుబ్బారావు , భవాని , ధరణి , కోలా అంజి , బాలకృష్ణ, బాలు , బుజ్జి , చిరంజీవి , మిరియాల వెంకట్ , శేషు , లుంగీ నరసింహారావు, చింతకాయల సాయి , మస్తాన్ వలి ,తేజ%లీ%, నందూరి స్వామి , తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జనసేన పార్టీ సంబరాలు

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ముగ్గులు వేసి సంబరాలు వేడుకలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 04:**
సుపరిపాలన మొదలయ్యి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పేట నియోజకవర్గంలో గ్రామాలలో, వాడ వాడలలో ప్రజలు స్వచ్ఛందంగా వేడుకలు నిర్వహించి, సంక్రాంతి ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక సమన్వయకర్త తోట రాజా రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావడంతో ప్రజలు స్వచ్ఛందంగా, ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. గడిచిన వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు అణిచివేతకు గురయ్యారని వారి ఆర్థిక స్థితిగతులు క్షీణించాయని, తీవ్ర నిరాశకు గురై గడిచిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి పార్టీలకు 164 స్థానాలు కట్టబెట్టి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని అన్నారు. ఎవరిని ఎవరు వెన్నుపోటు పొడిచరో రాష్ట్ర ప్రజలు తెలుసుకొని వైసీపీని తుక్కుతుక్కుగా ఓడించారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం నేడు వెన్నుపోటు అని డ్రామాలు ఆడుతున్నారని వైసిపి పార్టీపై ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాలు, పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. జగన్ హయాంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, పంచాయతీరాజ్ వ్యవస్థను చిన్న భిన్నం చేశారని, అటవీ భూములను అన్యక్రాంతంగా ఆక్రమించుకొని రాష్ట్రాన్ని లూటీ చేశారని అన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారు. గత వైసిపి పాలకుల అవినీతిని, అక్రమాలను, దౌర్జన్యాలను తట్టుకోలేక ప్రజలు చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా కూటమి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు కి 33,500 ఓట్ల మెజారిటీతో గెలిపించారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు చిలకలూరిపేట జనసేన పార్టీ ప్రజాసేవ చేస్తుందని అన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సుభాని, పట్టణ , మండల అధ్యక్షులు మునీర్ హాసన్, ఖాదర్ భాష, కూర పాటి శివశంకర్, దడదాసుల శరత్, నరసింహారావు, రవి, జనసేన పార్టీ వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.